


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబర్ 7, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## 'బతుకమ్మ'కు గౌరవం

### అధికారికంగా గుర్తించిన అమెరికా
### పలు రాష్ట్రాల్లో వారోత్సవాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. తెలుగు వాళ్లు అధికంగా నివసించే న్యూయార్క్ న్యూజెర్సీ, టెక్సాస్, చికాగో, నార్త్ కరోలినా, కాలిఫోర్నియా, వర్జీనియా, ఒహాయో, జార్జియా, ఫ్లోరిడా తదితర అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే తాజాగా అమెరికాలోని కొన్ని ప్రాంతాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తించి.. వారోత్సవాలను ప్రకటించాయి. బతుకమ్మ పండుగ వారం, తెలం గాణ హెరిటేజ్ వీక్గా గా అమెరికాలోని నార్త్ కరోలినా, జార్జియా, చార్లెట్ నగరం, వర్జీనియా రాష్ట్రాలు ప్రకటించాయి. ఈ మేరకు అయా ప్రాంతాల మేయర్లు, గవర్నర్లు అధికార ప్రకటనలు విడుదల చేశారు. దీనిపై తెలుగు ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## యాదాద్రికి పోటెత్తిన భక్తులు



స్వయంభువులు యాదగిరి లక్ష్మీనారసింహుడి చెంతకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆదివారం సెలవుదినం కావడంతో రెండు తెలుగురాష్ట్రాల నుంచి స్వామివారి భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

\- యాదగిరిగుట్ట



### రైతులు పిట్టల్లా రాలిపోతున్నా..

## ముఖ్యమంత్రికి సోయి లేదు

- అన్నదాతలు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు
- ముంచే రోజులు పోయి.. మంచి రోజులు మళ్లీ వస్తాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

.. వివరాలు 2లో



## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

### చెన్నై ఎయిర్ షోలో అపశ్రుతి.. ఐదుగురి దుర్మరణం

### 100 మంది ఆస్పత్రి పాలు.. ఎండ వేడి, ఉక్కపోతతో సొమ్మసిల్లిన వైనం

### ఆదివారం కావడంతో ఉదయం నుంచే ప్రదర్శనకు పోటెత్తిన జనం

### 15 లక్షల మందికి పైగా రావడంతో జనసంద్రంగా మారిన తీరం

చెన్నై: అసలే ఆదివారం..పైగా బీచ్‌లో మెగా ఎయిర్‌షో..! ఇంకేముంది ఉదయం 8గంటల నుంచే చెన్నై మెరీనా బీచ్‌కు జనం పోటెత్తారు. చెన్నైతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారూ లక్షలాదిగా తరలిరావడంతో బీచ్‌కు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. చూస్తుండగానే ఇసుకేసినా రాలనంతగా సుమారు 15లక్షల మంది పోగయ్యారు..! మరోవైపు విపరీతమైన ఎండ.. భరించలేని ఉక్కపోత.. సరిగా ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి..! ఈ పరిస్థితుల్లో ఎయిర్‌షో ప్రారంభమైన కొద్దిసేపటికే చూస్తుండగానే సుమారు 230 వరకూ సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వైద్య సిబ్బంది కొందరికి అక్కడే చికిత్స అందించారు.

2లో

## బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

- నదిలో మురికిని పూర్తిగా ప్రక్షాళన చేసి అద్భుతంగా మారుస్తాం: సీఎం రేవంత్
- గోదావరి, సరస్వతి, కృష్ణా.. అన్నట్టుగా మూసీ పేరునూ పిల్లలకు పెట్టుకుంటారు
- ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆగదు
- నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం
- నాటి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేస్తే తాము ఉద్యోగాలిస్తున్నామని వ్యాఖ్య
- తొమ్మిదవ తేదీన టీచర్ నియామక పత్రాలు అందిస్తామని వెల్లడి

హైదరాబాద్: ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ పథకం ఆగదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహకం పరిధిలో ఉన్న పది వేల కుటుంబాలకు మురికి జీవితం కాకుండా మంచి జీవితం అందించటం కూడా ఈ ప్రాజెక్టులో భాగమని పేర్కొన్నారు. "మన ఇళ్లలో ఆడబిడ్డలకు గోదావరి, సరస్వతి, నర్మద, కృష్ణా.. ఇలా నదుల పేర్లు పెట్టుకుంటాం. మరి మూసీ కూడా నది పేరే కదా. ఆ పేరు ఎందుకు పెట్టుకోవటం లేదు. మూసీ అనగానే మురికి కూపమన్న భావన రావడమే దీనికి కారణం. అందుకే ఆ మురికిని ప్రక్షాళన చేసి.. నదిని అద్భుతంగా మార్చుతాం. పిల్లలకు మూసీ అన్న పేరు పెట్టుకునేలా చేస్తాం" అని రేవంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో గతంలోనే నోటిఫికేషన్లు జారీ అయిన ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సీఎం రేవంత్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..





## రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

- మోసపూరిత వైఖరిని అంతటా ప్రచారం చేస్తున్నారు
- రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ
- 50 శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు
- 30 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు

2లో

## ఉచిత విద్యుతిస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

### ప్రధాని నరేంద్ర మోదీకి కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సవాల్ విసిరారు.



# బీసీ మేధావుల మన ఆలోచన..సమావేశం విజయవంతం

### మన ఆలోచన.. మన అందరి బాధ్యత
### బీసీ సంఘాల నాయకులు కటకం నర్సింగ్ రావు నాయకత్వంలో ప్రజా క్షేత్రంలోకి సిద్ధం.!



యాదాద్రి వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ : తెలంగాణలో బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సంస్కృతికంగా అభివృద్ధి చెందడానికి మన ఆలోచన అనే కార్యక్రమాన్ని నాగోల్ లోని.. కార్యాలయంలో గౌరవ పెద్దలు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి కులాల కు సంబంధించిన అన్ని వర్గాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బిసి కుల సంఘాల నాయకులు, బీసీ సంస్థలు స్థాపించిన నాయకులు, బీసీ యువజన సంఘాల నాయకులు మన ఆలోచన కార్యక్రమంలో మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం వస్తేనే బిసి న్యాయం జరుగుతుందని వక్తలు వారి ప్రసంగాల్లో వారి అభిప్రాయాలను తెలిపారు, 20 ,30 సంవత్సరాలుగా వివిధ పార్టీలకు సేవలు చేశామని ప్రజా ప్రతినిధులుగా అవకాశం వచ్చినప్పుడు బీసీలమనే కారణం తో ,డబ్బు లేదనే కారణంతో మమ్మల్ని అనగదొక్కారని కొందరు అభిప్రాయపడ్డారు. రాజకీయంగా బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు, మెజార్టీ బీసీ ఓట్లున్న మనము, ఐకమత్యం లేకపోవడం వల్లనే ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే బీసీ ఓట్లతోనే కదా.! మన ఎన్నికతో ఏర్పడ్డ ప్రభుత్వం దగ్గర బీసీ కమ్యూనిటీ హాళ్లు, బిసి ఆత్మగౌరవ భవనాలు, బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, రజకులకు, నాయి బ్రాహ్మణులకు, ఉచిత కరెంటు విషయంలో చాపల పంపిణీ ,గొర్ల పంపిణీ విషయంలో ప్రభుత్వాలని అడుక్కోవడం బీసీలకు అవసరమా .!అని బీసీ సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .

### బీసీల చైతన్యం కుల వృత్తుల ఐక్యతకై చైతన్యం కోసం కలిసి నడుద్దాం
### బీసీలకు అండగా ఉందాం: సామాజికవేత్త కటకం నర్సింగరావు



స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వర్గీయ టైగర్ నరేంద్ర స్వర్గీయ దేవరకొండ విటల్ రావు స్వర్గీయ పులి వీరన్న స్వర్గీయ శ్రీమతి వనం ఝాన్సీ మరియు సిరిపురం యాదయ్య గార్ల ఉద్యమ స్ఫూర్తితో అత్యధిక జనాభా కలిగిన బీసీలను చైతన్యం పరచడానికి బీసీ సంఘాల అన్నిటిని ఐక్యమత్యం చేసి మహిళలు ,యువకులు, మేధావులు ,రచయితలు, విద్యావంతులు ,కార్మికులు, కర్షకులు సామాజిక చైతన్యం కోసం ఆలోచన చేసే వారందరూ నాతో కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు కలసి ఆలోచిద్దాం, కలిసి నడుద్దాం, బీసీ సమస్యలపై ఉప్పెనల వేద్దాం అని అన్నారు కటకం నర్సింగరావు వండర్ చైర్మన్ అవేర్ ఫౌండేషన్

# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్



మూసీ ప్రాజెక్టుపై మాట్లాడుతున్నారు. ఆయన అంగీ మార్చినా బీఆర్ఎస్ వాసనను వదిలించుకున్నట్టు లేదు. సబర్మతి తరహాలో మూసీని అభివృద్ధి చేద్దాం. కేంద్రం నుంచి ఓ 20 వేల కోట్లు వచ్చేలా బీజేపీ ఎంపీలు చేయలేరా? పరామర్శల పేరుతో మూసీ పరీవాహక ప్రాంతాలకు వచ్చే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను ఓ వారంపాటు అక్కడే ఉంచితే ఆ ప్రాంత జనం కష్టాలేమిటో తెలిసి వస్తాయి.

**గతంలో నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేశారు..**

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన నాటి ప్రభుత్వ పెద్దలు.. నియామకాలను పట్టించుకోలేదు. వీటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను పరిష్కరించటం తమ బాధ్యతగా భావించకపోవటం వల్ల ఏళ్ల తరబడి నియామకాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. యువతకు ఉద్యోగాలు రావాలంటే నాటి సీఎం, మంత్రుల కుర్చీల్లో కూర్చున్న వారి ఉద్యోగాలు ఊడాలని విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమంలో చెప్పాను. దాన్ని మీరు చేసి చూపించారు. మా కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం చూస్తూ.. మేం సీఎంగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాం. ప్రభుత్వం ఏర్పడ్డ 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలు కల్పిస్తూ.. నిరుద్యోగ యువత తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసేలా నియామక పత్రాలను అందించాం. ఇప్పుడు దసరా ముందు 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించటం ద్వారా వారి కుటుంబాలు మరింత ఆనందంగా పండుగ నిర్వహించుకునేలా చేశాం. మరో 11,063 మందికి ఈ నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నాం.

**ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారు?**

భాక్రానంగల్ డ్యామ్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం వరకు దశాబ్దాలుగా నిలబడి ఉండేలా కట్టిన నాటి ఇంజినీర్లను, హైదరాబాద్ వెలుపల జంట జలాశయాలకు ప్లాన్ చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యలను ఆదర్శంగా తీసుకుంటారా? లేక కట్టిన కొన్నేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఉద్యోగులు, ఇంజనీర్లు నిర్ణయించుకోవాలి. కొత్తగా విధుల్లోకి చేరుతున్న ఇంజనీర్ల చేతుల మీదుగా రీజనల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతున్నాయి. చెక్‌డ్యామ్‌లు మొదలు కాళేశ్వరం వరకు గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాల నాణ్యత డొల్లతనాన్ని చూపిస్తాం రండి.. నాటి మంత్రులకు ఇదే నా సవాల్.

**దసరా ముందు సంతోషం నింపాం: మంత్రి కోమటిరెడ్డి**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి మహనీయ ఇంజనీర్లు పనిచేసిన ఈ నేలమీద ఇప్పుడు కొందరు ఇంజనీర్లు విచారణకు హాజరుకావాల్సిన పరిస్థితి రావటం బాధగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. “అధికారులు అందించిన ప్లాన్లను పక్కనపెట్టి తానే పెద్ద ఇంజనీర్ అన్నట్టుగా నాటి సీఎం కేసీఆర్ కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినేలా చేశారు. ఏళ్ల క్రితం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదు. అలా పెండింగు పెట్టిన వాటిని తమ ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వటం ద్వారా దసరా ముందు వారి ఇళ్లలో సంతోషాన్ని నింపుతోంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నవారు బాధ్యతగా పనిచేయాలి. నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి. దశాబ్దాలుగా అద్భుత సేవలందిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టును కొత్త ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కట్టిన మూడేళ్లకే కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును కాదు” అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు కె.కేశవరావు, నేతలు కోదండరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే విధానాలను అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు.

**లేఖలో ఏముందంటే....**

‘రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో రుణమాఫీ గడువును ఈ ఏడాది ఆగస్టు 15 వరకు పెంచింది. కానీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని సీఎం రేవంత్ చేసిన ప్రకటన పూర్తి అబద్ధమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రూ.లక్ష లోపు రుణం 2.99 లక్షల మందికి, రూ.లక్షన్నర లోపు 1.30లక్షల మందికి, రూ.2లక్షల వరకు 65,231 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి.

**రూ.2లక్షలకు పైబడి చెల్లించినా...**

రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే రైతులు పైబడిన మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని హామీ ఇచ్చింది. రైతులు ఈ మొత్తాన్ని చెల్లించినా రుణమాఫీ జరగలేని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. మరోవైపు చాలా మంది రైతులు సీఎం మాటను నమ్మి పంట రుణమాఫీకి అర్హత కోసం ప్రైవేట్ రుణాలు అధిక వడ్డీకి తీసుకున్నారు. అయితే రుణమాఫీకి ప్రభుత్వం 31 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ద్వారా రూ.72వేల కోట్లు ఇచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దసరా ఇది. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించిన పంట పెట్టుబడి సాయం ఇప్పటికీ ఇవ్వలేదు’అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఎస్‌బీఐ ఇచ్చిన వివరాలు, రూ.2 లక్షలకు మించిన రుణాన్ని చెల్లించిన రైతుల బ్యాంకు రశీదులను లేఖకు జత చేశారు.

**కాంగ్రెస్ మోసాలను అలయ్ బలయ్‌లో చర్చించండి**

దసరాకు గ్రామాలకు వస్తున్న కుటుంబసభ్యులు, స్నేహితులతో అలయ్ బలయ్ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి చర్చించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలును పక్కన పెట్టడంతోపాటు వృద్ధులకు ఆసరా పెన్షన్ కూడా పెంచలేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు నిలిచిపోయిందని, ధాన్యం బోనస్ బోగస్‌గా మారిందని చెప్పారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతికి అతీగతీ లేదన్నారు.

# తెలంగాణ సహా 9 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు




### భారీ చిట్‌ఫండ్ కుంభకోణంలో దర్యాప్తు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈడీ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం కలకలం రేపింది. శుక్రవారం ఏకంగా 9 రాష్ట్రాల్లోని 44 ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. ఇందులో తెలంగాణతో పాటు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్(పీఏసీఎల్)కు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్లు ఈడీ తెలిపింది. తనిఖీల్లో భాగంగా పలువురి నుంచి నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ‘ఎక్స్’లో వెల్లడించింది. కాగా, దాదాపు 5 కోట్ల మంది నుంచి సుమారు రూ. 50 వేల కోట్లు వసూలు చేసిన పీఏసీఎల్... వారికి డిపాజిట్లు చెల్లించకుండా మోసం చేసింది. గత కొన్నేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతూనే ఉంది. పెరల్స్ గ్రూపు వ్యవస్థాపకుడు నిర్మల్‌సింగ్ ఇటీవల తిహాడ్ జైలులో కన్నుమూశారు.



### బాలాపూర్ గణేష్ లడ్డూతో
# ఢిల్లీకి చేరుకున్న శంకర్‌రెడ్డి

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లడ్డూ అందజేయడమే తన లక్ష్యమని వెల్లడి**

రంగారెడ్డి, వార్త మిర్రర్ : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ భగవానుని మహిమ గల లడ్డూ 2024 వేలం లో కైవసం చేసుకున్న బిజెపి రాష్ట్ర నేత , మాజీ సింగల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ఢిల్లీ కి చేరుకున్నారు. బాలాపూర్ గణేష్ లడ్డూ ను ప్రధాని నరేంద్ర మోదీ అందజేయడానికి రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు లో ఢిల్లీ నిజాముద్దీన్ స్టేషన్లో ఉదయం 7 గం కు మిత్రులతో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ లడ్డూ విజేత, రాష్ట్ర బీజేపీ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ లడ్డూ ను ప్రధాని శ్రీ మోదీకి బహుమతిగా ఇచ్చే వరకు హైదరాబాద్ వచ్చేది లేదని తేల్చి చెప్పారు. బాలాపూర్ గణేష్ లడ్డూ ఖ్యాతి, ప్రధానికి అందజేయడం ద్వారా విశ్వవ్యాప్తి చేయడమే నా లక్ష్యం అని చెప్పారు. శంకర్ రెడ్డి తో పాటు ఆయన మిత్రులు రాష్ట్ర బీజేపీ నేతలు డి శ్రీనివాస్, గాజుల మధు , నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్ తదితరులు ఢిల్లీకి చేరుకున్న వారిలో ఉన్నారు.



### మహిళా సర్పంచ్‌ను తొలగించడం చిన్న విషయం కాదు: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా సర్పంచ్‌ను తొలగించడం సాధారణ విషయం కాదని సుప్రీం కోర్టు పేర్కొంది. ఆమెపై అనర్హతను కొట్టివేస్తూ, సదరు మహిళ సర్పంచ్‌గా కొనసాగేలా ఆదేశాలిచ్చింది. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలోని విచ్‌ఖేడా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మనీశ్ రవీంద్ర పంపాటిల్ అనే మహిళ సేవలందిస్తున్నారు. ఆమె తన అత్తతో కలిసి ప్రభుత్వ భూమిలో కట్టిన ఇంట్లో నివాసం ఉంటోందని కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దాంతో ఆమెను సర్పంచ్‌గా తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలను పంపాటిల్ ఖండించారు. తాను తన భర్త పిల్లలతో కలిసి అద్దె ఇంటో ఉంటున్నాని వెల్లడించారు. దీనిపై ఆ మహిళా సర్పంచ్ రిట్ పిటిషన్ వేయగా బాంబే హైకోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఓ మహిళ సర్పంచ్‌గా ఎన్నికవ్వడాన్ని ఆ గ్రామస్థులు కొంతమంది జీర్ణించుకోలేకపోయారని విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.




# డిజిటల్ అరెస్టు ఉత్తదే!

### వీడియో కాల్‌తో సీబీఐ, ఈడీ, పోలీసులు అరెస్టు చేయరు
### ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : సీబీఐ, పోలీసులు, కస్టమ్స్ విభాగం, ఈడీ లేదా జడ్జిలు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్టు చేయరని భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్టు పేరిట దేశంలో పెరిగిపోతోన్న మోసాలను దృష్టిలో ఉంచుకుని ఈమేరకు ప్రజలను అప్రమత్తం చేస్తూ శనివారం వివరణ జారీ చేసింది. డిజిటల్ అరెస్టు అనేది మోసం అని తెలిపింది. వాట్సాప్, స్కైప్ వంటి వీడియో కాల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. వీటిపై ప్రజలు సెంట్రల్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తెలియజేసింది. మోసగాళ్లు బాధితులకు ఎస్ఎమ్మెఎస్ పంపడం లేదా వీడియో కాల్ చేయడం ద్వారా తాము ఫలానా ప్రభుత్వ ఏజెన్సీ అధికారులమని నమ్మిస్తున్నారు. తర్వాత ఆ వ్యక్తి లేదా అతని కుటుంబసభ్యులను డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ వంటి నేరాల్లో పట్టుకున్నట్లు చెప్పి డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఆన్‌లైన్‌లో డబ్బు పంపించమని కోరుతున్నారు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాజగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో శ్రీ భవానీ సేవా సమితి అధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిష్టించిన అమ్మవారు ఆదివారం అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు మల్లికార్జున్ శర్మ ఆది పరాశక్తి అమ్మవారి విశిష్టతను గ్రామస్తులకు వివరిస్తూ...... సాక్షాత్తు పరమేశ్వరుడికి బిక్ష పెట్టిన అన్నపూర్ణాదేవిని ధ్యానిస్తే ధన ధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సకల జీవరాశికి ఆహారాన్ని ప్రసాదించాలని అన్నపూర్ణా దేవిని వేడుకుంటారని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నీలి మధు, దిండిగాల రాజేష్, సుందరగిరి సుమన్, దిండిగాల సాయికుమార్, శనిగరరపు నరేష్, అమరగొండ సాగర్, ధనరేకుల మహేష్,దిండిగాల రమేష్, మాద శేఖర్, దేశవేని మహేష్, జవ్వాజి నవీన్, నరేష్, భవాని దీక్షా స్వాములు,భక్తులు, మహిళలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## సీ.పి.యం.గ్రామ శాఖ 17.వ.మహాసభలు.

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 6:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలోని కొత్తగూడెం గ్రామంలోకామ్రేడ్ రాచకొండ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో నాయకుల. సుర్కంటి శ్రీనివాసరెడ్డి. గుంటోజ్.శ్రీనివాసాచారి. మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6హామీలు వెంటనే అమలు చేయాలని. ఇంకా రైతు రుణమాఫీ కానివారికి. వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలో నూతనంగా. ఉడుత గాలయ్యప్రధాన కార్యదర్శిగా. సహాయ కార్యదర్శిగా దోనూరి.లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. ఈ కార్యక్రమములో. రాచకొండ. కృష్ణ. దోనూరి బుచ్చి రెడ్డి. మారగోని భిక్షం. ఆర్ వెంకటేష్. రొమ్ముల గాలయ్యలు తదితరులు పాల్గొన్నారు



### నీరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

### బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి

సంస్థాన్ అక్టోబర్ 6:( వార్త మిర్రర్)

నారాయణపూర్ నారాయణపూర్ మండల కేంద్రంలోనిగత కొద్దీ రోజుల బిజెపి సీనియర్ కార్యకర్త సదరుపెల్లి వెంకటేష్ అన్న సదరుపల్లి ఆంజనేయులు అనారోగ్యంతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి పరామర్శించి 100 కేజీల బియ్యాన్ని అందజేసీ మనోధైర్యాన్ని ఇచ్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సదర్ పల్లి వెంకటేష్,మారసాని సాయి,బొంగు మధు,పాలకుర్ల లింగస్వామి, సోమనబోయిన మహేష్,పాలకుర్ల సాయి తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే రజకులకు సంపూర్ణ మద్దతు ? గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### జెడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ లుగా పోటీ చేయాలి ? మోత్కూరు వెంకటేష్

వికారాబాద్, అక్టోబర్06(వార్త మిర్రర్): వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రాకంచెర్ల ఆశ్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్, పరిగి నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్.యాదయ్య అధ్యక్షుతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు సిహెచ్ మొగులయ్య హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాల్లో ఉన్న రజక నాయకులు జెడ్పీటీసీ ఎంపిటిసి సర్పంచ్ వార్డు మెంబర్ లుగా పోటీ చేయాలని అందుకోసం ఇప్పటినుంచే అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు.రజకులు రాజకీయంగా ఎదిగితేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు మన హక్కులను సంపాదించుకోవడం చాలా సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ రజక కులస్తులు పోటీ చేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులు ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో రజకులు రాజకీయంగా ఎదగాలని అందుకు తెలంగాణా రజక రిజర్వేషన్ సమితి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. మండల సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య, పూడూరు మండల ఉపాధ్యక్షులు వీరన్న, పరిగి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేష్, బుచ్చన్న , నియోజకవర్గ కార్యదర్శి నర్సిములు,బందయ్య, జగన్,రవి తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ కు అధికారం పోయాక కందుకూరు గుర్తొచ్చిందా

### రైతు ప్రయోజనాలు కాదు.. రాజకీయ ప్రయోజనాలే బిఆర్ఎస్ కు ముఖ్యం..

### బిఆర్ఎస్ నాయకుల పై కందుకూరు కాంగ్రెస్ నాయకుల మండిపాటు




కందుకూరు ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 6 : బిఅర్ఎస్ కు రాజకీయ ప్రయోజనాలే తప్ప రైతుల ప్రయోజనాలు కాదు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,సయ్యద్ అజీజ్, ఎగ్గిడి క్రిష్ణ, సభావట్ గణేష్ నాయక్ ఏకుల మహేందర్ కురుమ,ఉండల బాబురావు,ఎగిరి శెట్టి నర్సింహ అన్నారు. ఆదివారం కందుకూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని.. మరో 20 లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుపుతున్నా.. రుణమాఫీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పష్టమైన వివరాలు తెలియ చేస్తున్నప్పటికీ బిఅర్ఎస్ నాయకులు రైతులను గందరగోళ పరచి రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారరైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నవారి సంఖ్య 42 లక్షలు కాగా 22,37,848 మాఫీ కాగా మిగతా 20 లక్షల మందికి రుణమాఫీ చేస్తాం అని చెపుతున్నా రుణ మాఫీ పథకం పూర్తి అయ్యిందని ప్రభుత్వం ప్రకటించింది అని బిఅర్ఎస్ నాయకులు అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారు వారు మండి పడ్డారు.బిఅర్ఎస్ ప్రభుత్వం ఏకరానికి ఐదు వేల రూపాయలు రైతుబంధు ఇచ్చి..ఐదు పథకాలను బొందపెట్టిందరుణమాఫీ బంద్,ఉచిత ఎరువులు బంద్, పంట నష్టపరిహారం బంద్, మద్దతు ధర బంద్, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలు బంద్ చేసింది అని బిఅర్ఎస్ పాలనలో ఐదేండ్లలో 3055 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని ఆత్మహత్యల్లో దేశంలోనే మూడవ స్థానంలో తెలంగాణ వుండేది అని అన్నారు. ధరణితో... రైతన్నల ఇబ్బందులు పెట్టింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ధరణి వల్ల ఎటువంటి సమస్యలను పరిష్కరించకపోగా మరిన్ని కొత్త సమస్యలను నేటికీ సృష్టిస్తూనే ఉంది. కొత్త చిక్కులతో రైతులు చెప్పులు అరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉండేలా బిఅర్ఎస్ ప్రభుత్వం ధరణీనీ ఏర్పాటు చేసింది అని అన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం సుమారు 5 లక్షల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉండి. మరో 8.50 లక్షల సాదా బైనామా దరఖాస్తుల స్థితి అదే అని ఈ భూసమస్యలకు పరిష్కారం చెప్పే నాధుడే లేకుండా చేసింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు.రైతన్నల ఈ గోసకు ముమ్మాటికి బిఅర్ఎస్ అసమర్థ విధానాలే కారణం అని వారు అన్నారు.లికేటీఆర్ అధికారం పోయాక కందుకూరు గుర్తుకు వచ్చిందా.. అని వారు ప్రశ్నించారు .మీరు అధికారంలో ఉండగా కందుకూరు మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేదే అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు పార్మ కంపనీల కోసం కందుకూరు మండల రైతుల భూములు సుమారుగా 50 లక్షలకు పైగా ధర పలుకుతుంటే కేవలం కొందరికి7, కొందరికి 10, ఇంకొందరికి 12 లక్షల పరిహారం ఇచ్చి బలవంతంగా రైతుల భూములు తీసుకుంది. మీరు కారా మీకు తెలియదా. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు అని పది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు అనేక మార్లు అగ్రికల్చర్, కంజర్ వేషన్ జోన్లు ఎత్తివేసి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయమని మొర పెట్టుకున్నా ఎందుకు ఎత్తివైయలేక పోయారు. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు.శివన్న సాగర్ నుండి కందుకూరు మండలం మహేశ్వరం మండలాల్లోని చెరువులు నింపుతామంటిరి ఎక్కడ పాయే శివన్న సాగర్ నీళ్ళు అప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కందుకూరు మండలం లో వందలాది మందికి లక్ష రూపాయల రుణ మాఫీ జరగలేదని. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరుకు డిగ్రీ కళాశాల ఇవ్వకపోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దు చేసినప్పుడు గుర్తకు రాలేదా కందుకూరు.తొమ్మిది సంవత్సరాలు అధికారంలో కొనాసాగి తీరా ఎన్నికలలో లబ్ధి పొందడాని ఎన్నికలు జరగబోయే ముందు కందుకూరుకు మెట్రో రైలు వేయాలని, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రత్యేక నిధులు ఇవ్వాలని అప్పుడు వచ్చిందా కందుకూరు మండలం మీద అభిమానం.మీరు ఎన్నికల ముందు శిలా పలకలు వేసి ఓటర్లను మభ్యపెడితే అది అభివృద్ధి,కందుకూరు ప్రాంతానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే అది అరాచకమా.. అని ప్రశ్నించారు. మూసి నిర్వాసితుల గురించి మాట్లాడుతున్న మీరు దయ్యాలు వెదాలు వెల్లించి నట్టుగా వుంది.మీకు నచ్చిన ప్రాంతాల్లో ప్రాజెక్టులు కట్టి వందలాది గ్రామాలను నేలమట్టం చేసి పరిహారం కూడా ఇవ్వకుండా వేలాది మంది ప్రజలను దిక్కులేని వాళ్లను చేసిన దుర్మార్గులు మీరు నేడు మొసలి కన్నీరు కార్చితే జనాలు మిమ్మల్ని నమ్ముతరా..ఫాక్స్ కాన్ కంపెనీ కి వెల్లి రేవంత్ ఏం చేస్తారు అని అంటున్న కేటీఆర్. రేవెంత్ రెడ్డి వెల్లి కంపెనీ కొనసాగడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను ఈ ప్రాంత ప్రజలకు తెలియజేస్తాడు అని అన్నారుకందుకూరు లో మీరు చేసే లొల్లి ప్రపంచానికి తెలియకుండా ఫాక్స్ కాన్ కంపెనీకి రేవంత్ వస్తున్నారని అంటున్నరు కదా కందుకూరు లో మీరు చేసిన లొల్లి దొంగే,దొంగ అన్నట్లుగా వుందికనీస మద్దతు ధర కు అదనంగా వరికి 500 రూపాయలు ఇస్తా అని చెప్పి మోసం చేస్తున్నారు అని అంటున్న కేటిఅర్సన్న వడ్లకు క్వింటాకు ?500 బోనస్...ఈ సీజన్ నుంచే ఎంఎస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు ?500 బోనస్ 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని..ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.సన్న వడ్ల సేకరణలో గోల్మాల్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు అని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు చెప్పినా రైతులను తిక మక పెట్టి రాజకీయంగా ఉసిగొల్పి లబ్ధి పొందాలని చూస్తున్న కేటీఆర్ అని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ మోసం చేస్తున్నారు అని అంటున్న కేటీఆర్ మోసానికి బ్రాండ్ అంబాసిడర్ బిఅర్ఎస్ అని దేశానికి తెలుసు అని వారు అన్నారు పండగ.. పండగ మాదిరిగా లేకుండా చేశార అని అంటున్న కేటీఆర్.అవును నిజమే చీరలమీద కమీషన్ పాయే బతుకమ్మ పేరుతో ఆటలు లేక పాయే.లి ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే ఓట్లు చేశారు .. కులగొడతా అంటే ఓట్లు వేయలేదు అని అంటున్న కేటీఆర్ఎన్నకల సందర్భంగా మీరు అల్లుడు,బిడ్డ వస్తే ఏడ పడ కుంటరు అగ్గిపెట్టె లాంటి ఇంట్లో ఎట్ల సంసారము అని మాయ మాటలు చెప్పి వోట్లు వేయించుకొని మోసం చేసింది ఎవరు. మురికి కూపం నుండి అందమైన రెండుపడకల గదులు ఇస్తామంటే అడ్డుతగులతుంది ఎవరు. మీరు కాదా అని అన్నారు.ఆరు గ్యారంటీల హామీలు కు పైసలు లేవు.. కానీ మూసీ సుందరీకరణ చేస్తారట అని అంటున్న కేటీఆర్.ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాని అదో గతి పాలు చేసినా ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ కు పాటు పడుతూ సుందరీకరణకు కృషి చేయడాన్ని బిఅర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు.మూసీ సుందరీకరణ తో కమీషన్లు కొట్టేయాలని చూస్తున్నారు అని అంటున్న కేటీఆర్,కాళేశ్వరం, ధళిత బందు, బీసి బందు ఇలా ప్రతి పథకం కదేదు బిఅర్ఎస్ ప్రభుత్వానికి కమీషన్లకు అనర్హము. అని వారు అన్నారు పథకాలు అమలు చేస్తే.. కమీషన్ రాదు.. అందుకే మూసీ అంటున్నారు అని అంటున్న కేటీఆర్కమీషన్ల కోసమే ప్రభుత్వ పథకాలు అనే విషయం కెసిఅర్ ప్రభుత్వానికి తెలిసినంత దేశంలో ఇంకే ప్రభుత్వానికి తెలియదు.లికాంగ్రెస్ నేతలు గ్రామాలకు తిరగలేని పరిస్థితి వచ్చేది అంటున్న కేటిఆర్ మీకు (బిఅర్ఎస్) జరగబోయే సంఘటలను పరిస్థితిని కాంగ్రెస్ నాయకులకు అంటగట్టడం ఎంత వరకు సమంజసం. అని వారు అన్నారు. దాసర్లపల్లి లో కెసిఅర్ ఫార్మ్ హౌస్ ఉండేది.ఇప్పుడు జన్వాడ ఎప్టిఎల్ లో కేటీఆర్ పామ్ హౌస్ .దసర్లపల్లిలో పొప్పాయి పండిచ్చేవాళ్ళు.కందుకూరు అంటే నాకు ప్రత్యేక అభిమానం.అందుకే ఒక్క డబుల్ బెడ్ రూమ్ రాలేదు. అగ్రికల్చర్ జోన్ పోలేదు, రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు రాలేదు. శివన్న సాగర్ 5 టియంసీల నీల్లు రాలేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాక పోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దయ్యాయి అని అన్నారు



## దేవి నవ రాత్రుల సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మోదిని ప్రబులింగం కుటుంబ సభ్యులు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 6 : మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి నవ రాత్రుల సందర్భంగా 4వ రోజు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన సందర్భంగా శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ ప్రాంగణం లొ మోదీని ప్రభు లింగం, మోదీని సంతోష్ కుమార్ మహేశ్వరం (వార్త మిర్రర్) విలేకరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ దాతలు మోదీని ప్రభు లింగం కుటుంబసభ్యులు , శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ చేర్మెన్ అల్లే కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.



## అన్ని అంగులతో వనస్థలిపురంలో నూతనంగా జెఎస్ ఆసుపత్రి ప్రారంభం

### ఆసుపత్రిని ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి

### కాంగ్రెస్ నేత రామ్మోహన్ గౌడ్

ఎల్బీనగర్ 6 అక్టోబర్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వార్ రోడ్డు హుడా కాలనీ ఏ టైప్ క్వార్టర్స్ ప్రధాన రహదారిలో నూతన ఏర్పాటుచేసిన జె ఎస్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర కాలనీలకు గత 20 సంవత్సరాల నుండి పరిచయస్తులైన ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి గార్ల నేతృత్వంలో జెఎస్ హాస్పిటల్ ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని, తక్కువ ధరలకే చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. స్థానిక కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్లో ఇలాంటి ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని,ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఫీజులలో మెరుగైన వైద్యాన్ని అందించిఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని అభినందించారు. ఆస్పత్రి వైద్యులు శ్రీనివాసులకు తమ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని గుర్తు చేశారు. అడిషనల్ యస్ పి. రామదాస్ తేజవత్, కాలనీ గండ్ల ఆనంద్ రాజ్, నెహ్రూనాయక్, వెంకయ్య, సతీష్, సత్యనారాయణ, శ్రీనివాస్ చౌదరి, అమర్జీత్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన రంగారెడ్డి జిల్లా కబడ్డీ చేర్మెన్ గా ఎన్నికైన మద్ది కరుణాకర్ రెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 6 : రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘము యొక్క సర్వ సభ్య సమావేశం జ్యోతి క్లబ్, సరూర్నగర్ నందు నిర్వహించడం జరిగింది, ఇందులో రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, ఇందులో 1) కె జగదీశ్వర్ యాదవ్ సిఈఓ గా, 2) మద్ది కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా 3) యం . రవికుమార్ అధ్యక్షులు గా 4) పి . సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా 5) యం. రాజు , కోశాధికారి గా, 6) ఎస్ . వెంకటేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా, 7) జె. చంద్ర మోహన్ గౌడ్ , లింగం గౌడ్ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణి చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి మనోహర్



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 6 : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి మనోహర్ అమ్మగారు కీ"శే"స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ 21 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మహేశ్వరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు టచీరలు జాకెట్లుఊ పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నాటి కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు



## గడ్డిఅన్నారంలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన....ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి...శ్రీ దుర్గా దేవి నవరాత్రులలో భాగంగా గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో సాయిబాబా కాలనీలో భవాని యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించాలి అని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి తో పాటు మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ మరియు భవాని యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో అందరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు: కె ఎల్ ఆర్

### - రేపటితో ముగియనున్న పైలట్ ప్రాజెక్టు వివరాల సేకరణ

### - వన్ కార్డ్ ద్వారా రేషన్, ఆరోగ్య సేవలు



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 6 : భవిష్యత్ లో తెలంగాణ ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకమైనా... వన్ స్టేట్ – వన్ కార్డ్ ద్వారానే అందిస్తామని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రేపటితో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ముగింపు ఉండటంతో అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... 119 నియోజకవర్గాల్లో 238 గ్రామాలను ఎంచుకుని డిజిటల్ సర్వే నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మహేశ్వరం మండలం పెద్దమ్మతండాలో డిజిటల్ సర్వే రేపటితో ముగియనుందన్నారు. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి రేషన్, ఆరోగ్య సేవలు, రైతుబంధు, ఫించన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డు ద్వారా అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఆధార్ సహా ఏదైనా గుర్తింపు కార్డులను అధికారులకు చూపితే డిజిటల్ ఫోటో తీసుకుంటారని కిచ్చెన్నగారు చెప్పారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలుకు ఈ డిజిటల్ కార్డులు దోహదపడతాయని కేఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. (ఫోన్ ద్వారా రెవెన్యూ అధికారులను సంప్రదించారు కెఎల్ఆర్ )

## నార్కెట్ పల్లి - అద్దంకి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

### మద్యం సేవించి బొలెరో వాహనం నడుపుతున్నట్లు స్థానికుల వివరణ




మిర్యాలగూడ, అక్టోబర్ 6:–( వార్త మిర్రర్)

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం బత్తల పాలెం వద్ద నార్కెట్ పల్లి – అద్దంకి జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నార్కెట్ పల్లి నుండి అద్దంకి వెళ్తున్న లారీకి దామరచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ నుండి విధులను ముగించుకొని మిర్యాలగూడ వైపు వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టి రోడ్డుకి అవతల వైపు వెళ్లే లారీకి గుద్దడంతో ఈ ఘోర ప్రమాదం సంభవించిందని లారీ డ్రైవర్ తెలియజేశారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు చనిపోగా మిగిలిన ఇద్దరు చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలియజేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొలెరో వాహనంలోని వ్యక్తులు మద్యం సేవించినట్లు వెల్లడించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్న వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు తెలియజేశారు.



## ప్రజలపై అమ్మవారి దయ ఎల్లప్పుడూ ఉండాలి

### దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6

దుర్గాదేవి అమ్మవారి దయ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గాదేవి మంటపం వద్ద కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేలాదిమంది భక్తులు ముఖ్యంగా మహిళలు, యువత ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 8 వేలమంది మంది భక్తులకు, ప్రజలకు అన్నప్రసాధన ఏర్పాటు చేసిన సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులను, జిల్లాల సతీష్ సమత దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర శివాజీ యూత్ అధ్యక్షులు పటేల్ శివ, ప్రధాన కార్యదర్శి పడిగెల కిరణ్, కోశాధికారి పాలడుగు అనిల్, ఉపాధ్యక్షులు జిల్లాల సూర్యం, సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్, పాతూరి సురేష్, నాయకులు గోపి రాజారెడ్డి, బాపురపు నర్సయ్య, దాసరి గంగాధర్, బత్తిని భూమయ్య, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, రాజీవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## .సచివాలయ నగర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్ 6 అక్టోబర్ వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి . తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, సువర్ణ పుష్పార్చన ,ఉత్సాహమూర్తులకు అభిషేకం, తిరువీధి ఉత్సవం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పుర వీధులలో ముత్యపు పందిరి వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సాహం, బ్రహ్మశ్రీ డాక్టర్ జీవి రామకృష్ణ మూర్తిచే ప్రవచనాలు, వేద పండితుల తో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ పూ జా కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహా కోశాధికారి రామ లక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి. శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబ శివరావు, కార్యవర్గ సభ్యులు పి సునీల్ కుమార్ గౌడ్,వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు, అశోక్ కుమార్, సలహాదారులు యు. సూర్యనారాయణ, ఎస్. లక్ష్మీనారాయణ, ఈ. చంద్ర శేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాటు చేశారు.

## పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో నల్గొండ మున్సిపల్ పాలకవర్గం విఫలయిఌ సిపిఎం నేతలు సయ్యద్ హాశం, ఎండి సలీం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...నల్లగొండ పట్టణంలో రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో నల్గొండ మున్సిపల్ పాలకవర్గం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం ఆరోపించారు. ఆదివారం డాక్టర్స్ కాలనీ 43వ వార్డు సిపిఎం శాఖా మహాసభ సిద్ధార్థ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో సుమారు 20వేల మంది ఇండ్లు లేని పేదలు నివసిస్తున్నారని వారికి 120 గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 5లక్షలు ఇంటి నిర్మాణానికి మొత్తం 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆగిపోయిన బస్టాండ్ నుండి స్టేడియం వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి బిటిఎస్ వరకు రోడ్డు విస్తరణ పనులు, విలీన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని, లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలకు డాక్టర్లను, సంబంధించిన సిబ్బందిని నియమించాలని, సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడం దోమలు పెరగి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభల ప్రారంభానికి ముందు నటరాజ్ థియేటర్ ఎదురుగా సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి ఆవిష్కరించారు అనంతరం సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్



భట్టాచార్య, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతరామ శర్మ, రాసమల్ల రామచంద్రం, శాఖ సభ్యులు గడ్డం రాములు, గనిపెల్లి ముత్తమ్మ, భీమనపల్లి అంజయ్య లకు సంతాపం వ్యక్తం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 43 వ వార్డు శాఖ కార్యదర్శిగా కుంభం కృష్ణారెడ్డి మహిళా శాఖ కార్యదర్శిగా కుంభం లక్ష్మమ్మ తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 43వ వార్డు సీపీఎం శాఖ సభ్యులు మేక రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఊట్కూరి నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ , పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, సలివోజు సైదాచారి, శాఖ సభ్యులు గనిపల్లి రాములు,సల్లోజు విష్ణుమూర్తి, మునెమ్మ, లక్ష్మమ్మ రామకృష్ణారెడ్డి,సాకే వెంకటేశ్వర్లు, గడ్డం వెంకన్న, నాయిని నరసమ్మ, చెరుపలి శివమ్మ, వెంకన్న, గొట్టిముక్కుల పుల్లయ్య ,రేఖల సుగుణమ్మ , గంట్ల నరసింహ, కత్తుల ముత్తయ్య,కలెట్ల వెంకన్న,బట్టు నిర్మల తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 6:– (వార్త మిర్రర్) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దాని కోసం గ్రామ స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని గణేష్ నగర్, ప్రకాష్ నగర్, రవీంద్ర నగర్, శాఖల మహా సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దే దింపేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేషకులకు దోచిపెడుతున్నాడని ఆరోపించారు మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పట్ల ప్రజల ఆదరణ చూపుతున్నారని ఇటీవల శ్రీలంక ఎన్నికల్లో అది రుజువైందన్నారు. ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు సిద్ధాం తమే మార్గదర్శకమని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధం కావాలన్నారు. అంతకుముందు గత మూడు సంవత్సరాలుగా చేసిన ప్రజా ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకు న్నారు. గణేష్ నగర్ లింగయ్య, ప్రకాష్ నగర్ కార్యదర్శి గా నిరంజన్, రవీంద్ర నగర్ కార్య దర్శిగా కోటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు దేశిరం నాయక్,సాంబ నాయక్, ముడవత్ రాము, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్



మిర్యాలగూడ ,అక్టోబర్ 6:– (వార్త మిర్రర్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పేద విద్యార్థులు పై చదువులు చదువుకోవాలంటే అవకాశాలు లేకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో బకాయిలు ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్లు విడుదల చేయకపోవడం నూతన ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తున్నది అనడానికి నిదర్శనం అన్నారు. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం ఇప్పటికీ లక్షలాది రూపాయలు వడ్డీకి తీసుకొని వచ్చి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు కానీ ప్రభుత్వాలు పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగోమయంగా మారిందన్నారు భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా పేద వర్గాలకు చెందిన ఎస్టీ, ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుతున్న హాస్టల్ లో పౌష్టికాహారం అందించకుండా అరకుర వసతులతో ప్రభుత్వాలు హాస్టల్లో నడుపుతున్నారన్నారు హాస్టల్ విద్యార్థులకు మెస్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వాలు పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు ఈ దేశంలో ఖైదీలకు 80 రూపాయలతో మంచి భోజనం అందిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు ఈ దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య ఉన్న తరగతి గదిలో నిర్మించబడ్డదని చెబుతున్న ప్రభుత్వాలు హాస్టల్ విద్యార్థులకు 33 ,36 ,50 రూపాయలతో భోజనం అందించడం బాధాకరమన్నారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమాన్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న ,దామచర్ల వేములపల్లి మిర్యాలగూడ మండల కార్యదర్శులు వీరన్న ,సంపత్ ,మనీ ,సిపాయి నాయక్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేస్ 2 కి సంబంధించి కారిడార్ 4 మరియు కారిడార్ 9లో మార్పులు చేయాలి - శ్రీరాములు అందెల

### కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన శ్రీరాములు అందెల

### సీఎం రేవంత్ రెడ్డి మెట్రో రైల్ ఎండిని కలిసి వినతిపత్రం అందజేస్తాం - శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 6 : ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి గారు మెట్రో రైల్ ఫేజ్ 2 కి సంబంధించిన కొత్త కారిడార్లను ప్రకటించారు అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు ఇట్టి రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్ మందమల్లమ్మ చాంద్రాయణగుట్ట ఆరంగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని, కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4 మరియు 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు. దీంట్లో భాగంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కారిడార్ 4 మరియు 9 రూటును మార్చాల్సిందిగా దానికి గాను నాగోల్ – ఎల్బీనగర్– మంద మల్లమ్మ – బాలాపూర్ చౌరస్తా – శివాజీ చౌక్ – ఆర్ సి ఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ – మహేశ్వరం గేట్ – కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్ల తో పూర్తి చేయవచ్చని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి వినతి పత్రం కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు. దానికి గాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి కి మెట్రో రైల్ ఎండి కి కూడా ఇట్టి రూట్ మ్యాప్ ను మరియు వినతిపత్రం అందజేయాలని శ్రీరాములు కి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కాంటెకర్ మధుమోహన్, కార్పొరేటర్లు బిక్షపతి చారి బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో భక్తి భావం పెంపొందుతుంది

### మధురానగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి: అమ్మ వారి నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మధురానగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధురానగర్ పార్కులో ఏర్పాటుచేసి అమ్మవారి మండపం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మికత చింతనతో పాటు భక్తి భావం నెలకొంటుందని తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజాత్,చాంద్ మాల్, కర్రె శ్రీనివాస్, శ్రీనాథ్ ప్రెస్ క్లబ్ నాయకులు బద్దుల మురళీకృష్ణ యాదవ్, గిరి గౌడ్ గడ్డమీది, లక్ష్మారెడ్డి, మహేష్ ప్రసాద్, పవన్, కార్తీక్, సూర్య ప్రకాష్ రావు, శివ పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపం వద్ద కుంకుమ పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మండపం వద్ద భవాని సేన ఆధ్వర్యంలో అమ్మవారిని లలితా త్రిపురా సుందరి దేవి రూపం లో అలంకరించి అమ్మవారికి సుమారు 200 మంది మహిళ భక్తులచే కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని సేన సభ్యులు మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా భవాని సేన యూత్ సభ్యులను గ్రామస్తులు అభినదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భవాని సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సమస్యల పరిష్కారానికై నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయండి

### - సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా , మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీ వో నెంబర్ 51 నీ సవరించాలని, పాత పద్ధతిలోనే కేటగిరిల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు జీ వో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు సవరించాలని, పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని రెండవ పి,ఆర్,సీ పరిధిలోకి పరిగణించాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ కేటాయించి, సిబ్బంది యొక్క బ్యాంక్ ఖాతాల్లో ట్రెజరీ ద్వారా ప్రతి నెల వేతనాలు జమ చేయుటకు ప్రభుత్వమే ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు జరిగే కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా. అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

ఎల్బీనగర్ 6 అక్టోబర్ పితృ వియోగం పొందిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని శనివారం వారి నివాసంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కలిశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఉత్తమ్ సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, సోదరులు గౌతమ్ కుమార్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వర్గస్తులైన పురుషోత్తం రెడ్డి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి ఉత్తమకుమార్ దంపతులను పరమార్శించిన వారిలో డిండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఎదగాలి.. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

కల్వకుర్తి ఊరుకొండ అక్టోబర్ 6 వార్త మిరర్ ప్రతినిధి:– ఊరుకొండ మండలంలో స్టేజి దగ్గర రాచకొండ గోపి న్యూ శ్రీ కృష్ణ ఎ సి మెన్స్ బ్యూటీపార్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు ఆసక్తి కనపరచడం హర్షనీయమని ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నాడు. వారితో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ జెడ్పీటీసీ ఎంపీటీసీలు సర్పంచులు మండల నాయకులు గ్రామ యువకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ గోపికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## నవరాత్రి ఉత్సవాలలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , అక్టోబర్ 6:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోనీ అశోక్ నగర్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సతీమణి బత్తుల మాధవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పి.శరత్, బిఎల్ఆర్ బ్రదర్స్, కర్నాటి లక్ష్మీనారాయణ, భవాని పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ :ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు దేవరకొండ పార్టీ కార్యాలయంలో పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరిగిన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు పండగలు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్ చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూల విధానాల అవలంబిస్తుందని ఆరోపించారు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు పండగలు కూడా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు సమూలంగా మార్చి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం హరించి వేసిందని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ,పెన్షన్ల పెంపు ,రైతు భరోసా ఇలాంటి హామీలు తక్షణమే అమలు చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని దేవేందర్ రెడ్డి



పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎస్ కనకాచారి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ జిల్లా కౌన్సిల్ సభ్యులు యండి మైనుద్దీన్,తూమ్ బుచ్చిరెడ్డి, పోలే వెంకటయ్య. బొమ్మ అచ్చయ్య , ఉప్పునూతల వెంకటయ్య నూనె రామస్వామి, వలమల ఆంజ నేయులు, కేజయరాములు, పాండురంగారెడ్డి, నూనె వెంకటేశ్వర్లు జూలూరు వెంకట్రా ములు తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను - శ్రీరాములు అందెల

### బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 6 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల గ్రామంలో 402 మరియు 403 బూత్ లలో స్థానిక కౌన్సిలర్ మరియు శక్తి కేంద్రం ఇంచార్జ్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ రావిరాల గ్రామంలో 2018 సంవత్సరంలో జరిగినటువంటి ఎమ్మెల్యే ఎలక్షన్లప్పటినుండి నేటి 2024 పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రతి ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణమైన మెజారిటీ ఇచ్చినందుకు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని వారందరినీ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా సభ్యత్వ నమోదు ద్వారా చేర్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బూత్ అధ్యక్షులు లింగం రాజ్ కుమార్, ఉప్పునూతల



యాదగిరి, గున్నాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## రామాజీపేట నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవికి బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 500 కు పైగా మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు, బోనాలతో తరలివచ్చి దుర్గామాతకు నైవేద్యంగా సమర్పించారు. గ్రామ పురవీధుల గుండా డప్పు చప్పుల మధ్య భవాని స్వాముల భవాని నామ స్మరణ మధ్య శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. బోనాల మహోత్సవం వైభవోపేతంగా అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ వేద మంత్రోత్సరణ ల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ నవ దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించారు.

## సీతారామపురం గుడి చైర్మన్ బాలరాజు గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటి పాముల విజయ్ కుమార్



హయత్ నగర్ వార్తా మిర్రర్ ప్రతినిధి సీతారామపురం కాలనీలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సీతారామపురం కాలనీ గుడి చైర్మన్ బాలరాజ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్, సందర్భంగా మాట్లాడుతూ సాక్షాత్తు పరమేశ్వరుడికి బిక్ష పెట్టిన అన్నపూర్ణాదేవిని ఆరాధిస్తే ధన ధాన్య అభివృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని అన్నారు అన్నం పరంబ్రహ్మ స్వరూపిణి అని సకల జీవరాశికి ఆహారాన్ని ప్రసాదించాలని అన్నపూర్ణాదేవిని వేడుకోవాలని తెలిపారు ఈ సీతారామపురం కాలనీ అమ్మవారి విగ్రహ నిర్వాహకులు, మహిళలు మాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీ వెంకటేశ్వర ఆలయ లొ ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాల

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )=అక్టోబర్ 6 :..దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లెల్ల గూడలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసిన అమ్మవారిని దర్శించుకొన్న ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రచారకమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అనంతరం అమ్మవారి మండపం వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మికత చింతనతో పాటు భక్తి భావం నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లొ కమిటీ సభ్యులు జాల బలరాం, మల్లారెడ్డి, శ్రీశైలం, స్వామి నాయక్ నర్సింంహా తదితరులు పాల్గొన్నారు



## ప్రజలందరి ప్రభుత్వం ఇది.. వివక్షతకు తావే లేదు.

కల్వకుర్తి అక్టోబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా రాబోతున్నటువంటి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి,మెంబర్ ఆఫ్ కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి,డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట శాసనసభ్యులు, వస్తున్నారని మీడియ,విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలియజేశాడు. ముందుగా కడ్తాల్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభిస్తారు అక్కడే కళ్యాణ లక్ష్మి చెక్కులు,గౌడ్స్ కి కాటమయ్యకి కిట్ల పంపిణీ చేయడం జరుగుతుంది.అక్కడి నుండి వెల్దండ మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కి హాస్టల్ గదులు శంకుస్థాపన చేస్తారు. కల్వకుర్తిలో సీసీ రోడ్లు,కుల సంఘ భవనాలు,మినీ స్టేడియం పెండింగ్ పనులు,కేజీవిపి స్కూల్ ని జూనియర్ కాలేజీ,గా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలియజేశారు చేశారు. ఈ సమావేశంలో బాలాజీ సింగ్,బృంగి ఆనంద్ కుమార్,విజయ్ కుమార్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేస్ 2 కి సంబంధించి కారిడార్ 4 మరియు కారిడార్ 9లో మార్పులు చేయాలి - శ్రీరాములు అందెల

### సీఎం రేవంత్ రెడ్డి ని మరియు మెట్రో రైల్ ఎండి ని కలిసి వినతిపత్రం అందజేస్తాం

### –కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన శ్రీరాములు అందెల

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 6 :..ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి మెట్రో రైల్ ఫేజ్ 2 కి సంబంధించిన కొత్త కారిడార్లను ప్రకటించారు అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు ఇట్టి రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్ మందమల్లమ్మ చాంద్రాయణగుట్ట ఆరంగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని మరియు కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4 మరియు 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు. దీంట్లో భాగంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కారిడార్ 4 మరియు 9 రూటును మార్చాల్సిందిగా దానికి గాను నాగోల్ – ఎల్బీనగర్– మంద మల్లమ్మ – బాలాపూర్ చౌరస్తా – శివాజీ చౌక్ – ఆర్ సి ఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ – మహేశ్వరం గేట్ – కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్ల తో పూర్తి చేయవచ్చని లికేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి వినతి పత్రం మరియు కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు. దానికి గాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి కి మరియు మెట్రో రైల్ ఎండి గారికి కూడా ఇట్టి రూట్ మ్యాప్ ను మరియు వినతిపత్రం అందజేయాలని శ్రీరాములు కి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కౌన్సిలర్ కాంటెకర్ కార్పొరేటర్లు బిక్షపతి చారి బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## సాయి సన్నిధి వెంచర్ ను సినీ హీరోలుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### ముఖ్య అతిథులుగా హాజరైన హీరోలు శ్రీకాంత్, తరుణ్

చింతపల్లి అక్టోబర్ 06 వార్త మిర్రర్ :చింతపల్లి మండల పరిధిలోని శ్రీ సాయి సన్నిధి ఆలయం పరిసర ప్రాంత పరిధిలో శ్రీమిత్ర స్థిరాస్తి రంగంలో దిగ్గజ సంస్థలు వారు ఏర్పాటు చేసిన సాయి సన్నిధి పూర్తిస్థాయిలో డీటీసీపీ లే ఔట్‌తో కూడిన ప్లాట్, విల్లాస్, రిసార్ట్స్ లకు సంబందించిన వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ లతో కలిసి వెంచర్ ను ప్రారంభించి,అరు మరియు శ్రీమిత్ర సంస్థ వారికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వెంచర్లు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఏర్పాటు చేసుకోవాలని, పూర్తిస్థాయిలో డీటీసీపీ లే ఔట్‌తో ప్లాట్లను వినియోగదారులకు విక్రయించాలని సూచించారు. పాట్లను కొన్న తర్వాత ఇబ్బందులు పడకూడదని నిర్వాహకులే పూర్తిస్థాయిలో వారికి నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,పలు సంస్థ వారు,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో కుర్చీలు పంపిణీ

### - శ్రీ ఆంజనేయ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో నిర్వాహకులకు అందజేత

### - దాతలను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు





దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ఆదివారం నాడు పిల్ల ఖిల్లా బజార్ లోని శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి-సుదర్శన్ లు దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు 25 కుర్చీలను వారికి అనంతరం ఆలయ కమిటీ వారు వారిని శాలువాతో ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెట్ ప్రెసిడెంట్ పున్న శైలజ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ డీసీ మోర శ్రీదేవి నారని బాలమణి పున్న ఉమా వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ ఆలయ కమిటీ అధ్యక్షులు శిరందాసు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఇడం రవి ముష్ని రమేష్ కార్యదర్శి గుండు కృష్ణ సహాయ కార్యదర్శి అప్పం అజయ్ కమిటీ సభ్యులు రాపోలు రామకృష్ణ పున్న అశోక్ నామని అనిల్ జల్ద భాస్కర్ హరి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 4వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

### - దేవాలయంలో సహస్ర కుంకుమార్చన నిర్వహించిన భక్తులు



దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 4 వ రోజు ఆదివారం నాడు శ్రీ వాసవి మాత మహా గౌరి అలంకారంతోను రాజేశ్వరి మాత గాయత్రి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం108 మంది వాసవి మహిళలచే వివిధ రకాల ప్రసాదాలు తీసుకొచ్చి నైవేద్య కార్యక్రమం నిర్వహించారు. 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కోశాధికారి సముద్రలు ఆనంద్ దాచేపల్లి రమేష్ కల్పన కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు శ్రీలత బండారు జనార్దన్ మోహనమ్మ నీల బాలస్వామి కవిత నీలా హరిబాబు మాధవి నీలో రవికుమార్ స్వాతి మిర్యాల భర్తయ్య నీల అశోక్ బెల్లూరి సునీత ధనరాజ్ కొరివి లక్ష్మ య్య యశోద వాసవి మహిళా సభ్యులు బెజవాడ మల్లేశ్వరి గార్లపాటి రజిని కుంచకూరి సంధ్య చేదేళ్ల శ్రీదేవి వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు తణుకునూరు విజయ కార్యదర్శి మంచికంటి పద్మ కోశాధికారి కుంచకూరి శిరీష తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

కుర్చీలను పంపిణీ చేసిన దంపతులను సత్కరించిన ఆలయ కమిటీ

దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని జిల్లా బజార్ లో స్థానిక శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాడు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాస్ శివ పార్వతి-సుదర్శన్ దంపతులు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులకు 25 కుర్చీలను పంపిణీ చేశారు. అనంతరం ఆ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెట్ ప్రెసిడెంట్ పున్న శైలజ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ డీసీ మోర శ్రీదేవి నారని బాలమణి పున్న ఉమా వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ ఆలయ కమిటీ అధ్యక్షులు శిరందాసు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఇడం రవి ముష్ని రమేష్ కార్యదర్శి గుండు కృష్ణ సహాయ కార్యదర్శి అప్పం అజయ్ కమిటీ సభ్యులు రాపోలు రామకృష్ణ పున్న అశోక్ నామని అనిల్ జల్ద భాస్కర్ హరి తదితరులు పాల్గొన్నారు..

# మైనంపల్లిలో కోలాటం మహిళలకు చీరలు పంపిణీ

**కోలాటం నేర్చుకున్న మహిళలకు చీరలు అందించిన మాజీ ఎంపిటిసి**

**పగలంతా పొలం పనులతో అలసిపోయే పల్లెవాసులకు ఆటవిడుపు కోలాటం**

**తెలుగు జానపదుల్లో ఆబాలగోపాలాన్ని అలరించిన కోలాటం**

**మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్**



దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ :తెలుగు జానపదుల్లో ఆబాలగోపాలాన్ని అలరించిన సామూహిక కళారూపాల్లో కోలాటం ఒకటి అని మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ అన్నారు. దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత కొంతకాలంగా గ్రామంలోని మహిళలంతా కోలాటం గురువు వద్ద ఎంతో ఆసక్తిగా నేర్చుకున్నారు. శిక్షణ పూర్తయిన మహిళలంతా కలిసి తమ గ్రామ మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ ను తమకు అవసరమైన చీరాల అందించాలని వారిని కోరగా వారు వెంటనే స్పందించి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సూచన మేరకు గ్రామంలోని కోలాటం నేర్చుకున్న మహిళలందరికీ ఆదివారం నాడు గ్రామస్తుల సమక్షంలో చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ పగలంతా పొలం పనులతో అలసిపోయే పల్లెవాసులకు ఆటవిడుపులు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తాయి అని శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే ఈ కళకు పూర్వవైభవం దిశగా పలు గ్రామాల్లో కృషి జరుగుతోంది అని ఆమె తెలిపారు.మహిళలు ఉత్సాహంగా సంప్రదాయ కోలాటాన్ని నేర్చుకునేందుకు ఉత్సాహంతో మరింత కృషి చేయాలని కోరారు.ఊర్లో ఉత్సవమైనా పండగైనా కోలాటం ఆడితే ఆ సందడే వేరు అని గతంలో ఓ వెలుగు వెలిగిన అలనాటి జానపదం నేటి తరానికి క్రమంగా దూరమైంది. ఆదరణ కోల్పోయిన సంప్రదాయ కళకు ఆధునికత జోడిస్తూ కొందరు ప్రాణం పోస్తున్నారు అని ఆమె అన్నారు.మహిళలు, యువతులు ఆసక్తితో కోలాటం నేర్చుకుని పలుచోట్ల ప్రదర్శనలు ఇస్తూ ఔరా అనిపిస్తున్నారు. వినాయక చవితి, దసరా, శ్రీరామనవమి, బతుకమ్మ వేడుకలు, ఆధ్యాత్మిక, రాజకీయ కార్యక్రమాల్లోనూ కోలాటమాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పులిజాల వెంకట్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

### కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ గౌడ్, సుదర్శన్



మందమర్రి అక్టోబర్ 6: వార్త మిర్రర్ ప్రతినిధి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం వెంటనే మానుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్తామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, మాజీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్షన్ లు హెచ్చరించారు.ఆదివారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాక వెంకట స్వామి కుటుంబం గత 70 సంవత్సరాలుగా చెన్నూరు నియోజవర్గం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయిలో వారు చేసిన సేవలు అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలుసని కాకా కుటుంబాన్ని విమర్శించే ముందు పెద్దపెల్లి ఎంపీగా చెన్నూరు ఎమ్మెల్యేగా పనిచేసిన బాల్క సుమన్ నీ అక్రమాలు, దోపిడీ,అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఇసుక దందా చేసి వందలాది లారీలు పెట్టి కేటీఆర్ తో కుమ్మక్కై లక్షలాది రూపాయలు సంపాదించి రాజ భోగాలు అనుభవిస్తూ ప్రజలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ నువ్వు చేసిన తప్పులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన సందర్భాలు మరిచి పోయావా అని వారు ప్రశ్నించారు.వివేక్ వెంకటస్వామి మీద పిచ్చిపిచ్చి మాటలు మానుకోవాలని నువ్వు పైసలు ఎక్కడ పంచి దొరికావో ప్రజలకు తెలుసని వెంకటస్వామి కుటుంబం, వివేక్,వంశీకృష్ణ లపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని నీలాంటి వాళ్ళ బెదిరింపుల మూలంగా ప్రజలు నిన్ను అసహ్యించుకుంటు న్నారని నువ్వు ఎన్ని మాట్లాడినా,ఎన్ని చెప్పినా నిన్ను ప్రజలు నమ్మరనే విషయాన్ని గ్రహించాలని వారు హితవు పలికారు. మరోసారి వెంకటస్వామి కుటుంబం కోసం,వివేక్ పై అసహ్యంగా మాట్లాడితే ప్రజలు నిన్ను చెన్నూర్ లో, పెద్దపల్లి పార్లమెంట్ లో అడుగు పెట్టకుండా తరిమికొట్టే రోజులు ముందున్నాయని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,సేవాలాల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్,పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, ఎండి సుకూర్,పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, మంకు రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వడ్లూరు సునీల్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు సోత్కు ఉదయ్, ఎండి ఇసాక్,చోటే మియా, జావిద్ ఖాన్ ,రాజు,రమేష్, రాజ్ కుమార్,మహేష్,కిరణ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు



## బాలాపూర్ లడ్డు ప్రధాని మోదీ కి ఇచ్చే వరకు హైదరాబాద్ వచ్చేది లేదు..కొలన్ శంకర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 6 :..ఢిల్లీ. చేరిన బాలాపూర్ గణేష్ లడ్డు ఆదివారం ఉదయం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ భగవానుని మహిమ గల లడ్డూ ను తీసుకొని 2024 లడ్డూ విజేత కైవసం చేసుకున్న బిజెపి రాష్ట్ర నేత , మాజీ సింగల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ఆ లడ్డూ ను ప్రధాని నరేంద్ర మోదీ కి అందజేయడానికి రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ద్వార నిజముద్దీన్ లో ఉదయం 7 గం కు మిత్రులతో కలిసి లడ్డూ ను తీసుకొని ఢిల్లీ. చేరుకున్నారు ఈ సందర్భంగా బీజేపీ నేత లడ్డూ విజేత కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చారిత్రాత్మక బాలాపూర్ లడ్డూ ను ప్రధాని మోదీ కి ఇచ్చే వరకు హైదరాబాద్ వచ్చేది లేదు బాలాపూర్ గ్రామ ఖ్యాతి జాతీయమై తో ప్రపంచ ఖ్యాతి చేయడమే నా లక్ష్యం అన్నారు , నాతో పాటుగా రాష్ట్ర బీజేపీ నేతలు డి శ్రీనివాస్, గాజుల మధు , నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు



## వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

మందమర్రి అక్టోబర్ 6: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణం లోని పలు వార్డుల్లో,మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి.శరన్నవరాత్రులు ప్రారంభమైన 4వ రోజు ఉత్సవాలలో భాగంగా ఆదివారం వివిధ మండపాలలో ప్రతిష్టించిన మండపాలలో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆయా మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 1వ జోన్ మార్కెట్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ కనక దుర్గాదేవి మండలి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో 4వ రోజు లలిత త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడిచెర్ల శంకరమ్మ - మోండి దంపతులతో పాటు,వేముల లక్ష్మి,వేముల మనీశ్వర్, దాసి పద్మ - అశోక్,చింతల రమేష్ లతో పాటు కాలని వాసులు పాల్గొన్నారు. కేకే 5 గనిపై నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మైసమ్మ ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. పట్టణం లోని పాత బస్టాండ్ త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి దేవాలయంలో నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓబన్నకు తగిన గుర్తింపు లభించాలి




మందమర్రి అక్టోబర్ 6: వార్త మిర్రర్ ప్రతినిధి


సంచార జాతి వడ్డెర కులానికి చెందిన ఓబన్నకు తగినంత గుర్తింపు లభించాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతె అన్నారు. ఆదివారం ఓబన్న వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వడ్డెర ఓబన్న వీరోచిత పాత్రను పోషించాడని, తనను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. భయమెరుగని సంచార జాతికి చెందిన వడ్డెర ఓబన్న సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాన్ని ఊచ కోత కోసి పరుగులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు ఓబన్న అని కొనియాడారు. ఓబన్న వీరత్వాన్ని చరిత్రలో తక్కువ చేయడాన్ని ఈరోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్యసమాజం మొత్తం ఆలోచిస్తుందన్నారు.కనీసం ఇప్పటికైనా,స్వతంత్ర వీరుడు వడ్డెర ఓబనకు తగినంత గుర్తింపు లభిస్తే, వడ్డెర కులానికే కాదు, బలహీనవర్గాలందరికీ గౌరవం లభిస్తుంది అన్నారు. అతను త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలన్నారు.

## శంకర్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్ లో చీకట్లు.. ప్రయాణికులకు ఇక్కట్లు

### వెలిగేది ఎప్పుడో.. ఆరేది ఎప్పుడో.. దేవుడికే ఎరుక!



శంకర్‌పల్లి అక్టోబర్ 06:(వార్త మిర్రర్) శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గాడాంధకారం అలముకొని ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ లోపటికి ప్రయాణికులు వచ్చే రోడ్డుపై వీధి దీపాలు వెలగక పోవడంతో పలు చిమ్మచీకట్లు అలము కుంటున్నాయి. ఎన్నో రోజుల నుండి ఈ సమస్య పట్టిపీడిస్తున్నా ఆర్టీసీ అధికారుల నుండి చలనం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆర్టీసీ బస్టాండ్ లో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వీధిలైట్లు ఎప్పుడు వెలుగుతాయో.. ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకోండి.... మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి

సికింద్రాబాద్ వార్త మిర్రర్ అక్టోబర్ 6... తార్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హరి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి డివిజన్ ప్రజలకు ఆదివారం తార్నాక లో అవగాహన కల్పించారు. అందుకు సంబంధించిన పీఎం విశ్వకర్మ పథకం స్టేట్ నోడల్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ పథకం గురించి వివరణగా అందరికీ అవగాహన కల్పించారు. ఇందులో కళాకారులు, హస్త కళాకారులకు ప్రయోజనాలకు అందించడం కోసం కొన్ని సాంప్రదాయ కులవృత్తులు ఇందులో చేర్చబడ్డాయి అని తెలియజేశారు.ఇందుకు చేతి పనిముట్లతో పని చేసే చేతి వృత్తిదారులు లేదా హస్త కళాకారులు పీఎం విశ్వకర్మ పథకం కింద నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు.రిజిస్ట్రేషన్ తేదీ నాటికి లబ్ధిదారుని కనీస వయసు 18 సంవత్సరాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి క%శీ%తి విజయ్ ,రాజనర్సింహ, ప్రశాంత్,యాదగిరి,కిషన్ గౌడ్, నాగరాజుగౌడ్, మల్లికార్జున్ ,శివ, గణేష్, వీరేష్, ఆలకుంట కుమార్,అబ్రహం పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# చదువు అనేది జీవితాన్నే మార్చేస్తుంది ఈ రోజుల్లో చదువే కీలకం

## విద్య తోనే ఉన్నత స్థాయి కి చేరుకుంటారు

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత ధనసరి సూర్య

మంగపేట, అక్టోబర్ 6, వార్త మిర్రర్,

ఈరోజు మంగపేట మండల వాడగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం చింత ముత్తయ్య కుమార్తె చదువుల తల్లి చింత రేష్మ శరణ్య సీటు సాధించాగా పై చదువులు చదివించడానికి స్థోమతలేక తల్లిదండ్రులు సతమతమవుతుండగా చుదువుకునే విద్యార్థి నీ విద్యార్థులకు నేనున్న అని భరోసానిస్తూ ఆ కుటుంభానికి పెద్ద కొడుకు గా నేనుంటా అని దైర్యం నిస్తూ రేష్మ కు 20000 వేల రూపాయలు ఆర్థిక సాయం ను అంది%శీ%చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఒ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత ధనసరి సూర్య ఈ కార్యక్రమం...నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, గ్రామ అధ్యక్షులు కొత్త రాంబాబు, సీనియర్ నాయకులు...కాకర్ల శ్రీను, కేతిని శ్రీను,సిరికొండ గంగాప్రసాద్, పోలేబోయిన రవి రాజు, కాకర్ల రామలక్ష్మి, వాసం భవాని, జామున, మడి సతీష్, మోడెమ్ హనుమంతరావ్,మీరాజ్, పిట్ట నాగేంద్రబాబు,



# లంబాడీలకు వెంటనే మంత్రి వర్గంలో చోటు కల్పించాలి...

## టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ డిమాండ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 6... లంబాడీలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఆర్ట్స్ కాలేజీ వేదికగా మీడియా సమక్షంలో తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం (టిడిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 మాసాలు గడిచిన గాని ఇంతవరకు మా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో మా లంబాడీలు కీలక పాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్ర మొత్తంలో 12 శాతం మంది గిరిజనులు ఉన్నాగాని ఇంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించకపోవడం బాధాకర మన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో తప్పనిసరిగా మా లంబాడీలకు వెంటనే మంత్రి పదవి ప్రకటించాలన్నారు. మంత్రి పదవులు ప్రకటించని ఎడల మా లంబాడీలంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని కోరారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ గుణపాఠం చెబుతామన్నారు.అలాగే మా హక్కుల కొరకు రాష్ట్రవ్యాప్తంగా తప్పకుండా పోరాటం చేస్తామని టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ నాయక్, వెంకన్న, యాకు, రమేష్, తిరుమల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 06

చౌటుప్పల్ మండల కేంద్రంలోని విశాల భారతి హై స్కూల్, చౌటుప్పల్, పూర్వ విద్యార్థులు 2001-02 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది, స్కూల్ కరెస్పాండంట్ కందుల మల్లారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యశించడం ఎంతో శ్రేషస్కారం మరియు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేయడం చాలా సంతోషకారం అని వాక్యాణించారు. స్కూల్ కరెస్పాండంట్ తో పాటు ఇతర సిబ్బంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# ధనలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 06 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధనలక్ష్మి అవతారంలో అమ్మవారుని అలంకరించడం జరిగింది. అమ్మవారి మండపాన్ని 45 లక్షల రూపాయలతో మండపం కరెన్సీ తో రూపాయల నోట్లతో అలంకరించారు ఏ ధనలక్ష్మి అవతారంలో ఉన్న దుర్గామాత అమ్మవారిని చూడడానికి మున్సిపల్ కేంద్రంలోని భక్తులందరూ వచ్చి అమ్మవారిని చూచి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ఆడారీ కుటుంబం...అవినీతి మయం...- విశాఖ డెయిరీలో

విశాఖపట్నం వార్త మిర్రర్ అంతులేని అవినీతి చైర్మన్, డైరెక్టర్ పోటాపోటీ అవినీత-కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విశాఖ డెయిరీ అవినీతి బాగోతం మీద సమగ్ర దర్యాప్తు చేయాలి అని కార్పొరేటర్ మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు.ద్వారకనగర్జిపౌర గ్రంధాలయంలో ఆదివారం మీడియా సమావేశంలోజనసేన పార్టీ 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో కామ దే ను వంటి విశాఖ డెయిరీ మూడు లక్షల మంది పాడి రైతులు ఎన్నో దశబ్దాలుగా పాలు పోస్తూ, రెండు వందల కోట్లు టర్నోవర్ వున్న విశాఖ డెయిరీ చరిత్రలో ఇప్పుడు నష్టాల బాటలో వున్నా ఆదారీ కుటుంబం మాత్రం లబ్ధి పొందింది. రైతులు కష్టం డెయిరీ డైరెక్టర్లు దోచుకుంటున్నారు. వంద కోట్ల ఆస్పత్రిను బినామీ డాక్టర్ సతీష్ పరం చేశారు. రూ.20 కోట్ల ఆస్తులు కుటుంబం కొట్టేసింది. మిలీనియం సాఫ్ట్ వేర్ సంస్థకు స్కిల్ డెవలప్మెంట్ పేరిట రూ.కోటి చెల్లించి అవకతవకలు చేశారు అని ఆయన ఆరోపించారు. డెయిరీలో వేల కోట్ల ఆస్తులు మీద సీబీఐ విచారణ చేయాలి అని డిమాండ్ చేశారు. చైర్మన్ ఆనంద్ కుటుంబీకులు మాత్రమే డెయిరీ లో డైరెక్టర్లుగా వున్నారు. సీఈఓ ది మరో చరిత్ర. వంద కోట్లతో ఆస్పత్రి ఏర్పాటు చేశామని ఉచిత వైద్య సదుపాయాలు కోసం అన్నారు. ఆనంద్ బినామీ పెంటకోట సతీష్ కి 500 పడకల ఆస్పత్రి లీజుకు ఇచ్చారు. ఆస్పత్రిలో వంద మంది ఇన్ పేషంట్లు వుంటారు. ప్రతి నెల రూ.80 లక్షలు జీతం భత్యం కింద డాక్టర్ సతీష్ కి చెల్లిస్తున్నారు. రైతులకు ఇచ్చిన సుఖీభవ కార్డు మీద చికిత్సలు రు.లక్ష కి పరిమితం చేసి, టెస్టులు పేరిట లక్షలు గుంజుతున్నారు. ఆనంద్ ఒదిన సుజాత ఫార్మసీ కి మందులు సరఫరా చేస్తున్నారు. జనరిక్ మందులు ఇస్తూ అధిక బిల్లులు వసూలు చేస్తున్నారు. యలమంచిలి కొక్కిరపల్లిలో ఇంజనీరింగ్ కళాశాల 20 ఎకరాల భూమి తీసుకుని మనీషా నర్సింగ్ కళాశాల ను విజయ కుమార్ రాజు కి విక్రయించారు. సర్వే 19/2 పరిధి లో భూమి కొనుగోలు చేసారు. విజయ కుమార్ వద్ద మళ్ళీ ఇదే భూమి కొట్టేశారు. నార్త్ పోల్ బ్రాండ్ తో డెయిరీ ద్వారా నాసిరకం ఐస్ క్రీమ్ విక్రయిస్తున్నారు. లంకెల పాలెంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ ఏ సి శాంతి ఆక్రమించిన భూమిలో ప్లాంట్ పెట్టారు. ఆనంద్ మనవరాలు నడుపుతున్నారు. ఆమెకు రెండు కోట్లు ట్రస్ట్ నుంచి చెల్లించారు. ఎస్ వీ రమణ డెయిరీ సీఈఓ గా పని చేస్తున్నారు. ఇతను జీతం కోసం 9 లక్షలు చెల్లిస్తున్నారు. జనరల్ మేనేజర్ గా రిటైర్ అయిన ఒక వ్యక్తికి మూడు లక్షలు జీతం ఇస్తున్నారు. డెయిరీ డైరెక్టర్లు 15 మందిలో ఇద్దరు కుటుంబ సభ్యులు వున్నారు. డెయిరీ డిస్ట్రిబ్యూటర్, స్టాకిస్టులుగా డైరెక్టర్ కుటుం బీకులే వున్నారు. డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఏ రోజూ డబ్బులు ఆ రోజే జమ చేయాలి. కానీ, ఇతను రూ .72.40 లక్షలు ఇంకా బకాయి కలిగి వున్నారు. డెయిరీ డైరెక్టర్లు మీద సీబీఐ, ఆదాయ పన్ను శాఖ దాడులు చేస్తే, అవినీతి




బాగోతం బయటపడుతోం ది. ప్రతి కార్మికుడు వేతనం నుంచి 77 వంతున వసూలు చేసి చైర్మన్ కి లంచం చేల్లిస్తున్నారు. పాడి రైతులు 33 ఏళ్లుగా ఆదారి కుటుంబం కబంధ హస్తాలలో చిక్కుకుని వున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో డెయిరీలో గల 500 వాహనాలకు 25 కోట్లు అడ్వాన్స్ చెల్లించి వెనక్కు తీసుకున్నారు అని ఆరోపించారు. ఆనంద్ వొదిన ద్వారానే బిలింగ్ అవుతుంది. ఈమె దళారిగా వున్నారు. డెయిరీ నిర్మాణాలు ఆనంద్ బావ మరిది మోహన్ చెందిన కన్స్ట్రక్షన్ కంపనీ ద్వారా చేస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ పేరిట శిక్షణ కోసం కోటి రూపాయలు మిలీనియం సాఫ్ట్ వెర్ సంస్థకు చెల్లించారు. ఎందరికి శిక్షణ, ఉపాధి కల్పించారు అని ఆయన ప్రశ్నించారు. సెప్టెంబర్ లో జరిగిన 700 సొసైటీలు, 700 పాల సంఘాల సమావేశంలో రు.40 వేల విలువ గల గోల్డ్ బిస్కట్ ఇచ్చారు. చైర్మన్ ఆనంద్ కి దుబాయ్, అమెరికా, చెన్ని, బెంగళూరు, హైదరాబాద్ లో ఇల్లు వున్నాయి. ఇంట్లో, పొలాల్లో కూడా డెయిరీ కార్మికులు పని చేస్తున్నారు. రైతు కుటుంబాలకు ఉచిత వైద్యం, విద్య ఇవ్వడం లేదు. డెయిరీ లో చర్మన్ ఆనంద్ ఏక చత్రాధిపత్యం సాగిస్తున్నారు. 2015 లో ఐటీ కేసు మాఫీ కోసం జగన్ బినామీ జివీ రంగ ప్రవేశం చేశారు. ఈ సెటిల్మెంట్ కోసం జీ వీ కారు, కోట్లు తీసుకున్నారు. ఇప్పటి వరకు రూ.120 కోట్లు లాభాలు వస్తున్న డెయిరీ సంపద కొల్లగొట్టడం వల్లనే నస్టాలు బాట బట్టింది. చివరకు డెయిరీ రూ.60 కోట్లు అప్పు చేయాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ప్రధాని మోడీ , సిఎం చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి దర్యాప్తు చేయాలి అని కోరారు. డెయిరీ అవినీతి బాగోతం మీద నుంచి అధికారులకు ఫిర్యాదులు చేస్తాం. కంపనీ యాక్ట్ ముసుగులో దోచుకుంటున్నారు.

# అంబరాన్ని అంటిన జర్నలిస్ట్ ల దసరా సంబరాలు

## అందరి జీవితాల్లో ఆనందం తీసుకు రావాలి

## సాంస్కృతిక సంబరాలు సందడి



విశాఖపట్నం వార్త మిర్రర్ ఏపీ .వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు. విజయ దశమి పండుగ మనందరి జీవితాల్లో ఆనందం తీసుకు రావాలని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు ఆకాంక్షించారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన జర్నలిస్టుల దసరా పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడిలో ఉంటూ విశ్రాంతి లేని బిజీ జీవితం గడుపు తున్నారని వారికి, వారి కుటుంబాలకు పర్వ దినాల సందర్భంగా ఆహ్లాదం, ఆనందం కలిగించేందుకు ఇటువంటి సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు దోహదము చేస్తాయన్నారు.. జర్నలిస్ట్ ల ఆరోగ్య సమస్యల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు..విమ్స్ లో జర్నలిస్ట్ లకు పూర్తి స్థాయిలో ఉచిత సేవలు నిరంతరం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిజి. ఆంజనేయులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు లు మాట్లాడుతూ విజయ దశమి పర్వదినంతో ప్రతీ ఒక్కరు మరింత ఉన్నతము గా ఉండాలి అని వీరు ఆకాంక్షి0చారు..జర్నలిస్టుల జీవితలక్ష్యం అయిన ఇండ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వ పెద్దలను పలుమార్లు కలసి విన్నవించామన్నారు. అది త్వరలోనే కూటమి ప్రభుత్వం ద్వారా సిద్ధిస్తుందని వీరు ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం గట్టిగా ప్రయత్నిస్తామన్నారు. త్వరలో మంత్రులు ద్వారా జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టుల సంఘం నగర అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జాతీయ జర్నలిస్టుల సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఈ దశరా సందర్భంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి సంబరాలు ఘనంగా నిర్వహించు కోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల అల్పాహారాలతో ప్రారంభమైన ఈ దశరా సంబరాల కార్యక్రమంలో ప్రదర్శించిన పలు సంగీత సాహిత్య నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో మధ్యలో పలు సార్లు లక్కీ డిప్ ద్వారా ఎంపికైన వారికి పలు బహుమతులను అందించారు. ఆల్ఫాహారంతో ప్రారంభం ఐన ఉత్సవాలు అధ్యంతరము సందడి నింపాయి..మధ్యాహ్నము విందు అనంతరం స్వీట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.మహిళలు అందరికి చీరలు పంపిణీ చేసారు., అర్బన్ యూనిట్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, జర్నలిస్టుల ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, పితాని ప్రసాద్,ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులువై.. రామ కృష్ణ..ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జగన్ మోహన్, కార్యదర్శి శ్రీనివాసరావు వివిధ కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ దుర్గాదేవి పూజా మహోత్సవం లో భాగంగా గాజువాక దరి పెద్దగంట్యాడ సీతానగరం గ్రామం

విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక నియోజకవర్గం

శ్రీ శ్రీ దుర్గాదేవి పూజా మహోత్సవం లో భాగంగా గాజువాక దరి పెద్దగంట్యాడ సీతానగరం గ్రామం లో ఎన్టీ ఆర్ సెంటర్ వద్ద మొల్లి రమణ బాబు ఆధ్వర్యంలో ఈ రోజు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమం కు యూత్ కుర్రవాళ్ళు చుట్టు పక్కల ప్రాంత ప్రజలు. పెద్దలు మహిళలు.. మాలలు వేసుకొనే భావానీ లు సుమారు 5000 మంది పాల్గొన్నారు.



# గుగ్గిళ్ల గ్రామ పంచాయతీ ట్రాక్టర్ హల్చల్ ఓవర్ స్పీడ్తో ట్రాక్టర్ ఇంజన్,డబ్బా వేరు వేరు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 6 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలోని దుర్గామాత నెలకొల్పిన అన్నదాన కార్యక్రమం చెత్తను పారబోయడానికి పోయిన గ్రామ పంచాయితీ ట్రాక్టర్ హల్ చల్ చేసిన గుగ్గిళ్ల గ్రామంలో రాత్రి 11.15 గంటల సమయంలో చోటు చేసుకుంది.ట్రాక్టర్ ఇంజన్,డబ్బా వేరు వేరు ఐయ్యి కొంచం దూరం అలాగే వేరు వేరుగా రావడం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ డ్రైవర్ ఓవర్ స్పీడ్ లో వెళ్ళడం వల్ల ఇలా జరిగిందని తెలిపారు.ఎవరికి ఏలాంటి ఇబ్బందులు కలగలేదు కాబట్టి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ యొక్క సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ ప్రజలు ట్రాక్టర్ డబ్బను పైకి లేపి,ఇంజన్ కి జోడిచ్చారు.ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారు వేచి చూడాలి.






# ఆత్మ రక్షణకై కరాటే విద్యను ప్రతీ విద్యార్థిని ,విద్యార్థులు నేర్చుకోవాలి

## - షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్సె, కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య

తాడ్వాయి, అక్టోబర్ 6, వార్త మిర్రర్, ఆదివారం రోజున తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో గత నాలుగు రోజులుగా షోటోఖాన్ కరాటే, సెల్ఫ్ డిఫెన్సె శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈరోజు ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా నిలిచినా విద్యార్థులకు బహుమతులు అందించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఒ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య ఈ కార్యక్రమంలో.....తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్, సిద్దబోయిన రమేష్, చేర్ప నేతజీ, కుర్సం రవి, తదితరులు పాల్గొన్నారు...